విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 03 డిసెంబర్ 2025

# రైతులను రోడ్డుపై నిలబెట్టిన చంద్రబాబు

- కూటమి ప్రభుత్వంలో అన్నదాత కష్టాలు వర్ణణాతీతం
- 18 నెలలుగా ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేని దయనీయం
- విత్తనం, ఎరువుల నుంచి పంట విక్రయం వరకు అవస్థలే
- అనంతపురం జిల్లాలో లక్ష ఎకరాలు బీడుగా పెట్టిన దుస్థితి
- మీ పాలనలో రైతులు కాదు.. దళారులు మీసం మెలేస్తున్నారు బాబూ..!
- పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యమెందుకు?
- మాపై విమర్శలు కాదు.. ధైర్యముంటే రైతుల వద్దకు వెళ్దాం రండి
- రాయలసీమను రైతు ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దు
- జిల్లాకు నీళ్లు వస్తున్నా సరిగ్గా అందించలేని దద్దమ్మ ప్రభుత్వమిది
- 18 నెలలైనా గేట్లు సరిచేయలేక గత ప్రభుత్వంపైనే నెపమా?
- రైతులను ఆదుకోకుంటే రోడ్లను దిగ్బంధనం చేస్తాం
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరిక
- అన్నదాతలెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని విన్నపం

అనంతపురం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం రోడ్డుపై నిలబడే పరిస్థితి తెచ్చారని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక 18 నెలల నుంచి ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేదని మండిపడ్డారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. విత్తనం నుంచి ఎరువులు, పంట విక్రయం వరకు రైతాంగం రోడ్డెక్కే పరిస్థితులు తెచ్చారని విమర్శించారు. రైతుల కష్టాలు ఏ ప్రజాప్రతినిధికీ పట్టడం లేదని.. చెవులు, కళ్లున్నా వినలేని..చూడలేని స్థితిలో వాళ్లున్నారని విమర్శించారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలోనూ రైతులు తీవ్రంగా నష్టపోయారని..ఈ ఖరీఫ్‌లోనూ అదే పరిస్థితి వచ్చిందన్నారు. పంట మార్పిడి చేసుకున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదని అన్నారు. ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలో ఈ ఏడాది లక్ష ఎకరాలు బీడుగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలు దిగుబడులు రావడం లేదని, వచ్చిన పంటను అమ్ముకుందామన్నా గిట్టుబాటు ధరలు ఉండడం లేదని చెప్పారు. కనీస మద్దతు ధర ప్రకటించినా ఒక్క పంటనూ మద్దతు ధరకు కొనుగోలు చేయలేదని మండిపడ్డారు.



### మీసం మెలేస్తున్న దళారులు

రైతులను ఆదుకునే విషయంలో సీఎం చంద్రబాబు మాటలకే పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రైతులు మీసాలు మెలేసేలా చేస్తానని చంద్రబాబు చెబుతున్నారని, వాస్తవానికి కూటమి ప్రభుత్వం అండతో దళారులు మాత్రమే మీసాలు మెలేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో అరటి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక రైళ్లు వేసి, సబ్సిడీలు అందించి అరటి, చీనీ పంటలను ఎగుమతి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అరటి టన్ను రూ.30 వేలు పలికితే నేడు రూ.2 వేలకు పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని చురకలంటించారు. రైతులు రోడ్డుపాలవుతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

### ఏ పంటకైనా మద్దతు ధర కల్పించారా?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 18 నెలలుగా ఏ పంటకైనా మద్దతు ధర కల్పించారా? అని అనంత ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో మొక్కజొన్న పంట 73 వేల ఎకరాల్లో సాగు చేశారని తెలిపారు. ఎంఎస్‌పీ ధర రూ.2400 ఉంటే రూ.1600 నుంచి రూ.1700కు అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా మొక్కజొన్న బూజు పడుతోందని, అయినా ప్రజాపతినిధులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో వేరుశనగ పంట 2.25 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే ఎంఎస్‌పీ ధర రూ.7200 ఉంటే రూ.5300 నుంచి రూ.6100కు అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు. వరి పంట పరిస్థితీ అదేనన్నారు. జిల్లాలో సుమారు 66 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తే మద్దతు ధర లభించడం లేదని అన్నారు. పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఇప్పటికే జూన్‌లో వేసిన పంటను దున్నేశారని తెలిపారు. పత్తి పంట రకాన్ని బట్టి ఎంఎస్‌పీ ధర రూ.7700 నుంచి రూ.8100 ఉంటే ప్రస్తుతం రూ.5500 నుంచి రూ.6100లోపే పలుకుతోందని చెప్పారు. సజ్జలు కనీస మద్దతు ధర రూ.2700 ఉంటే రైతుకు రూ.1800 కూడా దక్కడం లేదన్నారు. చీనీ టన్ను గతంలో రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పలికితే నేడు రూ.18 వేలు మాత్రమే ఉందన్నారు. జిల్లాలో కందులు ఎన్నడూ లేని విధంగా 2.50 లక్షల ఎకరాల్లో సాగు చేశారని.. రూ. 8000 ఎంఎస్‌పీ ఉంటే రూ.6 వేలు కూడా రావడం లేదని అన్నారు.

### ధైర్యముంటే రండి..రైతుల వద్దకు వెళ్దాం

జిల్లా రైతాంగం దయనీయ పరిస్థితుల్లో రోడ్డుమీదకు వస్తుంటే ప్రజాప్రతినిధులు మాత్రం ప్రతిపక్షాలను విమర్శించడానికి మాత్రమే పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ధైర్యముంటే గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్దాం రండి అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో వ్యవసాయశాఖ మంత్రి వ్యవసాయం తప్పితే అన్నీ మాట్లాడతారని ఎద్దేవా చేశారు. జిల్లాలో ఏ పంటనూ కొనుగోలు చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదని మండిపడ్డారు. పత్తి పంట కొనుగోలుకు పెద్దవడుగూరు, గుత్తిలో కేంద్రాలు పెడతామని చెప్పినా ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. మొక్కజొన్న పంటను ఎంఎస్‌పీ ధరకు కొనుగోలు చేయాలని సాక్షాత్తూ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు లేఖ రాసినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ఇవ్వాల్సిన డబ్బులను తొలి ఏడాది ఎగ్గొట్టారని మండిపడ్డారు. ఈ ఏడాది 14 వేలు ఇచ్చామని చెప్పుకుంటున్నా రైతుకు కలిగిన ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యపు చర్యల కారణంగా పంటను బట్టి ఎకరాకు రూ.50 వేల నుంచి లక్ష వరకు రైతు నష్టపోయాడని తెలిపారు. మాటలతో మభ్యపెట్టడం ప్రజాప్రతినిధులకు అటవాటుగా మారిందని అన్నారు.

### సీమను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దు

రాయలసీమను హార్టికల్చర్ బోన్‌గా కాదు.. రైతుల ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ప్రజాప్రతినిధులు గ్రామాలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పాలని సూచించారు. రూ.50 వేల కోట్లతో సీమను ఆదుకుంటామని చెప్పడం కాదని, ముందుగా రైతు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని అన్నారు. రూ.50 వేల కోట్ల మాటలు పక్కన పెట్టి రూ.200 నుంచి రూ.300 కోట్లు ఖర్చు పెట్టి అరటిని కొనుగోలు చేసి స్కూళ్లు, హాస్టళ్లకు సరఫరా చేయొచ్చు కదా? అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రులు తక్షణం స్పందించి పంటలను ఎంఎస్‌పీ ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికై రాష్ట్రంలోని రైతాంగం పరిస్థితులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు.

### 18 నెలలైనా గత ప్రభుత్వంపై నెపమా?

జిల్లాకు హంద్రీనీవా, తుంగ్రభద్ర నుంచి నీళ్లు వస్తున్నా సరిగ్గా అందించలేని దద్దమ్మ ప్రభుత్వమిదని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. చివరకు గేట్లు కూడా సరిచేయలేదన్నారు. ఇదేమంటే గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారని, 18 నెలలైనా ఇంకా గత ప్రభుత్వంపై విమర్శలా? అని చురకలంటించారు.

### రైతుల తరఫున రోడ్ల దిగ్బంధనం

రైతులు పండించిన అన్ని పంటలను కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రోడ్లు దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ మనసు, నా మనసు ఒకటేనని చంద్రబాబు అంటున్నారని, మీ ఇద్దరి మనసులూ రైతు సమస్యల పరిష్కారంపై నిమగ్నం చేయండని చురకలంటించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కోవిడ్ వంటి పరిస్థిత-ుల్లోనూ రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టి రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి అనే వ్యక్తి చొరవ తీసుకుంటే రైతుల కష్టాలు ఉండవని తెలిపారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ఎకరా 99 పైసలకే ఇచ్చే ప్రబుద్ధులు రైతులను ఆదుకునే ఆలోచన చేయలేరా? అని అన్నారు. రైతులు పండించిన పంటలకు మాత్రం గిట్టుబాటు ధర ఉండడం లేదని, కానీ మార్కెట్‌లో వినియోగదారులకు ఏ పంట ధర అయినా తగ్గిందా? అని ప్రశ్నించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, మీ తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు కూడా పోరాటాలు చేస్తాయని స్పష్టం చేశారు. ఇందుకోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు

# రాప్తాడు లో మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమం





- ఎస్ హెచ్ జి సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత
- స్వయం సహాయ సంఘాల్లోని 3820 మందికి సభ్యులకు రూ.32.48కోట్ల రుణాలు
- మహిళలే కుటుంబాలకు ఆధారంగా ఎదగాలి, ఎమ్మెల్యే

రాప్తాడు, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో మన డబ్బులు - మన లెక్కలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం స్వయం సహాయక సంఘాల రుణాలకు సంబంధించి వివిధ పథకాల కింద వచ్చినటువంటి మెగా చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ మహిళలు ఆటోల దగ్గర నుంచి విమానాలు నడిపే వరకు ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తున్నారని ఇలాంటి సమ-యంలో మనం మోసపోకూడదని ఆమె అన్నారు. రాప్తాడు మండల వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, డీఆర్డీఏ అధికారులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జండర్ రిసోర్స్ సెంటర్ ని ప్రారంభించారు. మండలంలో ఉన్న 639 సంఘాలకు గాను 3858 సభ్యులకు 32కోట్ల 47లక్షల 50వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా జెండర్ కౌన్సిలింగ్ సెంటర్, మైక్రో ఎంటర్ప్రెనూర్ డెవలప్మెంట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇంతమంది మహిళలు ఇలా బయటకు వచ్చి ఇంత పెద్ద కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే దానికి మొదట బీజం వేసింది ఆనాడు ఎన్టీఆర్, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. ఒకప్పుడు మహిళా సంఘాలను చూసి చాలామంది నవ్వుకున్నారని... ఎగతాళి కూడా చేశారన్నారు. కానీ ఈరోజు వారే కుటుంబానికి ప్రధాన ఆధారంగా మారుతున్నారన్నారు. ఇంటి పట్టాల దగ్గర నుంచి ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి జరిగినా... అది మహిళల పేరు మీదనే ఉంటుందన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు మొదటి రోజుతో పోల్చుకుంటే ఈరోజు వరకు ఎంతో ప్రగతి సాధించారన్నారు. అయితే వారికి ఇంత పరిజ్ఞానం ఉన్నా... చాలామంది ఇంకా మో-సపోతూనే ఉన్నారన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు వచ్చిన రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తుంటే కొందరు తమ స్వార్థానికి వాడుకుని మోసం చేస్తున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 36 లక్షలు, ఆకుతోటపల్లిలో 32 లక్షల రూపాయలు బ్యాంకులకు చెల్లించకుండా మోసం చేశారన్నారు. వీటిపై కేసులు పెట్టి విచారణ చేస్తే పురుగుల మందు తాగి చస్తామంటూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను మోసం చేసేవారు ఎవరు బాగుపడరని ఎమ్మెల్యే సునీత ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాటికి చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ యాప్ ద్వారా ఎవరు మో-సపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నారన్నారు. దీనిపై స్వయం సహాయక సంఘాలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సభ్యులు ఎవరు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత యానిమేటర్లు, గ్రూపు లీడర్ల మీద ఉందన్నారు. ప్రస్తుతం బ్యాంకులు అందిస్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా తీసుకున్న రుణాలు చెల్లించాలని సూచించారు. ఒకప్పుడు వేలల్లో తీసుకునే రుణాలు ఇప్పుడు కోట్ల రూపాయలకు చేరాయని... ఈ ఘనత మీకు మాత్రమే దక్కుతుందన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యుల సహకారం లేకుండా మనం ఏది సాధించలేమన్నారు. మహిళలు మహారాణులు కావచ్చు కానీ.. భర్తల సహకారం కచ్చితంగా ఉండాలన్నారు. వారి సహకారం ఉంటేనే మనం ఏ రంగంలో అయినా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి మహిళల కోసమే తీసుకొచ్చిందని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. మీకు జరుగుతున్న జరుగుతున్న మంచిని 10 మందికి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం రాప్తాడులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుని అక్కడున్న కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. దాదాపుగా క్యాంటీన్ నిర్మాణం పూర్తయిందని ఇక ప్రారంభోత్సవం త్వరలో ఉంటుందని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు

# డిసెంబర్ -14 వరకు పీఎం ఆవాస్ యోజన జియో ట్యాగింగ్ కు అవకాశం ఉంది
## పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్

ధర్మవరం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై 2.0) పథకం కింద జియో టాకింగ్ చేయని వారికి డిసెంబర్ 14 వరకు అవకాశం ఉందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచించారు. ఇదే అంశానికి సంబంధించి ధర్మవరం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

పీఎం ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసినవారికి, ఇంకా దరఖాస్తు చేయని అర్హులైన లబ్ధిదారులకు డిసెంబర్ 14 వరకు గడువు పొడిగించినట్లు శ్రీరామ్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ పరిధిలోని సచివాలయాల్లో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఇంజినీరింగ్ సిబ్బంది ద్వారా తమ స్థలాల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవడం తప్పనిసరి అన్నది ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్లకు జియో ట్యాగింగ్ అన్నది తప్పనిసరిగా అవసరమని... జియో ట్యాగింగ్ చేయించుకోకపోతే లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉ ందన్నారు. వీటిపై నాయకులు, కార్యకర్తలు నేటి నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుకు ఎలాంటి పత్రాలు అవసరం అలాగే జియో ట్యాగింగ్ కు ఏమి ఉండాలన్నది వారికి తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు నష్టపోకుండా చూడాలని శ్రీరామ్ సూచించారు. 14వ తేదీ వరకు నాయకులు, కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉండి ఈ పథకం పై దృష్టి సారించాలని ఆదేశించారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్సలు పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిటాల శ్రీరామ్ అందజేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 7మందికి రూ. 4.77 లక్షల రూపాయల విలువైన చెక్కులను పార్టీ కార్యాలయంలో అందజేశారు. లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు కొన్ని సందర్భాల్లో అందక చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎప్పుడు లేని విధంగా చాలామందికి ఈ సాయం అందిందని శ్రీరామ్ తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ సాయం చేస్తున్నట్లు చెప్పారు..

# నేడు తోపుదుర్తిలో నూతన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేయనన్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

ఆత్మకూరు, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామం నందు ప్రభుత్వ వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి బుధవారం 3-12-2025 తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజున తోపుదుర్తి గ్రామంలోని నూతన విద్యుత్ సబ్స్టేషన్ ను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే గ్రామంలో పూర్తిచేసిన సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. కావున ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండలంలోని తెదేపా మండలం సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకర్తలు,



మరియు మాజీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిటీ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ వివిధ అనుబంధ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాలు తెదేపా యువత ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు తెలియజేశారు

## నూతన సి ఐ శ్రీనివాసులుని సన్మానించిన ఎస్ ఈ సి సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, డిసెంబర్ 2(అనంత ప్రభ)

యాడికి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అర్. శ్రీనివాసులుని వై-యస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొద్దుమర్రి రామమోహన్ మరియు వైసీపీ నాయకులు పొంతల కిట్టయ్య, నాగప్రసాద్, కోడి చలపతి, ఓగేటి రంగా, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు

## రాయలచెరువు పీ హెచ్ సి లో ఆశా డే కార్యక్రమం



యాడికి, డిసెంబర్ 2(అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డా. అప్పయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు హాజరై ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, మేల్, ఫిమేల్ అసిస్టెంట్లకు వెక్టర్ కంట్రోల్, ఐజీన్ మరియు 'డ్రై డే ఫ్రైడే' అమలు గురించి వివరించారు. గ్రామాల్లో జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి ఏఎన్‌ఎంలు రక్తపూత (బ్లడ్ స్మియర్) తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. తరువాత అధికారులు పీహెచ్‌సీ ల్యాబ్‌ను పరిశీలించి, జ్వరంతో వచ్చే ప్రతి రోగికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర పరీక్షలు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ గంగాదేవి, మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు యాడికిలో ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి గ్రామసభ



యాడికి, డిసెంబర్ 2(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కొండ కింద వీధిలో (పాల చిట్టెమ్మ ఇంటి సమీపంలో) నేటి సాయంత్రం తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించబడునని టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు జెసి అభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు

## 5 కిలోల గంజాయి స్వాధీనం... ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు



అనంతపురం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

ప్రస్తుతం అరెస్టయిన ఇద్దరితో పాటు పరారీలో ఉన్న మరో ముగ్గురు చెడు వ్యసనాలకు అలవాటుపడ్డారు. వీటిని తీర్చుకోవడానికి డబ్బులు లేకపోవడం వలన గంజాయి అమ్మితే డబ్బు సులభంగా సంపాదించుకోవచ్చని భావించారు. పథకం పన్నారు. కార్యాచరణకు దిగారు. ఇందులో భాగంగా 6 నెలలు నుండి యాశర్ అలీ, షేక్ మహమ్మద్, మరియు మరో ముగ్గురు వ్యక్తులు కలసి మహారాష్ట్ర రాష్ట్రం థానే జిల్లా, కోసా టౌన్, మురముర రైల్వే స్టేషన్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులతో గంజాయిని కొనుక్కొని వచ్చి గుంతకల్లులో ప్రజలు ఎక్కువుగాఉన్న రైల్వే స్టేషన్ ఏరియాలలో వచ్చిపోయే ప్రజలకు అమ్మి అధిక సొమ్ము చేసుకుంటు జల్సాలు చేసేవారు. అదే విధంగా... షేక్ మొహమ్మద్ వారం రోజులు క్రితం మహారాష్ట్ర కు వెళ్ళి రెండున్నర కేజీల గంజాయిను 25,000 రూపాయలకు కొనుకొని వచ్చాడు. వీరంతా కలసి గంజాయిని చిన్న, చిన్న పాకెట్లుగా చేసి అమ్మాలని ఈరోజు మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో స్దానిక రైల్వే క్వాటర్స్ కు ఆనుకొని ఉన్న ముల్లపొదల్లలో ప్రయత్నిస్తుండగా గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ %జ×% బి. మనోహర్ రాబడిన సమాచారం మేరకు యాసర్ అలీ, షేక్ మహమ్మద్ లను అరెస్ట్ చేసి వారి నుండి రెండున్నర కేజీల గంజాయి, రూ. 1100/- నగదు ను సీజ్ చేసి చేశారు. పరారీలో ఉన్న ముగ్గురి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు

## ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న గగన్ సాయి



మడకశిర, డిసెంబర్ 2(అనంత ప్రభ)

సత్యసాయి జిల్లా మడకశిర, మండలం, మా-రుతి నగర్ లోని నివసిస్తున్నటువంటి, అనంత ప్రభ విలేకరి, కృష్ణ, తనయుడు. గగన్ సాయి మంగళవారం, కుటుంబ సభ్యులు, స్నేహితులు, మరియు బంధుమిత్రుల, ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసుకుని,ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, అనంతరం, మారుతీ నగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో, పూజలు నిర్వహించి స్వామిని దర్శించి, ఆర్య, ఆరోగ్య అష్టైశ్వర్యాలతో సదా మీ చల్లని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కుటుంబ సభ్యులు ప్రార్థించుకున్నారు, అనంతరం, స్వామివారి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి, బంధుమిత్రులకు, తన నివాసంలో విందు ఏర్పాటు చేయడం జరిగింది

## కూటమి ప్రభుత్వం సంక్షేమ ధోరణికి నిదర్శనం సీఎంఆర్ఎఫ్ సాయం



శింగనమల, డిసెంబర్ 2(అనంత ప్రభ)

ప్రజల కష్టాల్లో తోడుగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేతుల మీదుగా రూ 1.20 లక్షల ఆర్థిక సహాయం చెక్కును లబ్ధిదారులకు అందజేత

సింగనమల నియోజకవర్గం కింద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేసిన మె-ుత్తము 14,15,466 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి

అలాగే శింగనమల మండలం ఉల్లికల్లు గ్రామానికి చెందిన పాలకుల వెంకటరమణ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేతుల మీదుగా రూ. 1,20,000/- సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సహాయం అందుకోవడంతో ఆయన కుటుంబం హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించే కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, సేవలపై స్థానికులు ప్రశంసలు వెల్లువెత్తించారు. ప్రాంత ప్రజలు ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే స్పందించే, అర్జీలు స్వయంగా పరిశీలించే, ప్రభుత్వం అందించే సహాయాన్ని ఇంటికే చేరవేసే విధంగా శ్రావణి శ్రీ పని చేస్తున్న తీరు అందరికీ ఆదర్శంగా మారిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. లబ్ధిదారుడు మాట్లాడుతూ..మా సమస్యను ఎమ్మెల్యే చెప్పగానే వెంటనే స్పందించి సాయం అందించారు. కూటమి ప్రభుత్వం నిజంగా మాకు అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మారుతీ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉల్లికల్లు రంగారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాసులు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



యాడికి, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు మరియు సిఐటియు నాయకులు కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ఉమా గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడి చేసే విధానాలు అవలంబిస్తున్నాయని, లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు 26,000 గా నిర్ణయించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్లపై తీవ్ర పని భారం పెట్టి, సరైన వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన తెలిపారు. అదనంగా అధిక యాప్ సర్వేలను తగ్గించాలని పేర్కొంటూ, ఈ డిమాండ్ల సాధన కోసం రాబోయే రోజుల్లో సిఐటియు భారీ స్థాయి ఉద్యమాలు మరియు పోరాటాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహాలక్ష్మి, బషీర్ అహ్మద్, మాయకుంట్ల మోహన్, పెద్దన్న, శ్రీనివాసులు, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జయపురం లో వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం



కూడేరు, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామంలో వై-స్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండనియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పిఎసి మెంబెర్ శ్రీ వై. విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు కూడేరు మండలం పరిధిలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి అధ్యక్షతన 02-12-2025 మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు మరియు రచ్చ బండ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిధిలుగా మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల యూత్ కన్వీనర్ కేశన్న, ముద్దలాపురం సర్పంచ్ ధనుంజయ, మరియు మాజీ మండల కన్వీనర్ కురుబ రామచంద్ర, కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి, హాజరు అయినారు,వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మరియు పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి. అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది.

అందరి ఆమోదం తో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు : కురుబ శివ

ప్రధాన కార్యదర్శిలు: శ్రీనివాసులు, పి.మధు, కె.ఎర్రిస్వామి, పి.మర్రిస్వామి, సంజీవరాయుడు, కార్యదర్శులు : మల్లికార్జున,ఎర్రిస్వామి,జె.ఎర్రిస్వామి,పి.ఎర్రిస్వామి,నాగరాజు,కమిటీ సభ్యులు: మదన్ మోహన్,మహేంద్ర, లింగమయ్య,శ్రీనివాసులు,అనుబంధ విభాగం అధ్యక్షులు :రైతు విభాగం అధ్యక్షులు: నారాయణప్ప,ఎస్సీ సెల్ అధ్యక్షులు: పి.మర్రిస్వామి, బీసీ సెల్ అధ్యక్షులు: ఎస్.కె నారాయణ స్వామి,సోషల్ మీడియా: అధ్యక్షులు ఎస్.మధుశేఖర్,విద్యార్థి విభాగం అధ్యక్షులు: అనిల్ కుమార్,ఎస్టి సెల్ విభాగం : ఓ ఓబుళపతి,వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బైరెడ్డి రామచంద్రారెడ్డి,వైస్సార్సీపీ నాయకులు, సంజీవరాయుడు, కురుబ నారాయణస్వామి, అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలని వివరించారు.కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కి మరియు యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో జయపురం గ్రామ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరటిని ఆశించు తెగుళ్లను పరిశీలించిన హార్టికల్చర్ అధికారిని యామిని






- అరటి గెల రక్షణ కవచంగా తెలుపు రంగు పాలిథిన్ సంచులను వాడండి
- అరటి గెల విచ్చుకున్న 5 మరియు 15 రోజులకు ఒకసారి సల్ఫేట్ ఆఫ్ పొటాష్ ను స్ప్రే చేయండి

కూడేరు, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని మంగళవారం రోజున హార్టికల్చర్ అధికారిని యామిని కూడేరు మండల కేంద్రంలోని అరటి తోటను పరిశీలించారు. సాధారణంగా అరటిలో ఆశించి తెగుళ్లను అరికట్టడానికి ముందుగా రైతులు గెల వేసిన ఐదవ రోజుకు మరియు 15 రోజులకు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (00:00:50)ను 5 గ్రాముల సల్ఫేట ఫొటాష్ 1 లీటర్ నీటిలో కలిపి గెలకు సపోర్ట్ గా ఉంచిన కట్టెతో సహా పిచికారి చేయాలి. అలాగే గెల హస్తం విచ్చుకున్న తర్వాత 2 శాతం రంధ్రాలు కలిగిన 100 గేజు (మందము) తెలుపు రంగు కలిగిన పాలిథిన్ కవర్లను గెలకు తొడగాలి. తద్వారా అరటి కి ఆశించి తెగుళ్ల రసం పీల్చుపురుగు ఉధృతి నుండి కాపాడుకోవచ్చు, అలాగే సూర్యకాంతి ఉష్ణోగ్రత వల్ల కలిగే నష్టాన్ని కూడా అరికట్టవచ్చని హార్టికల్చర్ అధికారిని యామిని రైతులకు అవగాహన కల్పించారు. అరటి బెల్ ఇంజక్షన్: డెల్టా మైత్రి 2.8 (ఈ సి ), 1 మిల్లీ లీటర్ ను 1 లీటర్ నీటిలో కలిపి 80-100 మిల్లీ లీటర్ల ద్రావణాన్ని ఇంజక్షన్ చేయాలి. గెల చివర ఉన్న మగ పువ్వులు తీసివేయాలి, అలాగే గెల చివర ఒకటి లేదా రెండు హస్తాలను తీసివేయాలి. గెల పై పిచ్చికారి చేయడం ఎలా అంటే డెల్టా మైత్రిన్ (2.8 ఈ సి) 1 మిల్లీలీటర్ తో ఆజోక్స్ స్ట్రోచిన్ , 1 మిల్లీలీటర్ ం స్టిక్కింగ్ ఏజెంట్ 0.5 (ఎంఎల్) ....మొదటి పిచికారి గెల హస్తం విచ్చుకున్న తర్వాత, రెండవ పిచికారి 3 హస్తం ఇచ్చుకున్న తర్వాత, మూడవసారి 5 వ హస్తం విచ్చుకున్న తర్వాత, నాల్గవ పిచికారి 7 వ హస్తం విచ్చుకున్న తర్వాత, ఐదవ పిచికారి 9వ హస్తం విచ్చుకున్న తర్వాత పిచికారి చేయాలని హార్టికల్చర్ అధికారిని యామిని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలితమ్మ ,ఉరవకొండ నియోజకవర్గం ఆర్టికల్చర్ అధికారిని యామిని,మండల హార్టికల్చర్ యాషిని, మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి బొమ్మయ్య, శ్రీధర్ నాయుడు, గంటముక్కల రమేష్,చిన్న ఈశ్వర-య్య, తిరుపతయ్య, రామాంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ జె. ఏ. సి ఆధ్వర్యంలో రూరల్ యమ్. ఆర్. ఓ. మోహన్ కుమార్ కు సన్మాము



అనంతపురం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

అనంతపురం. ఈరోజు అనంతపురం రూరల్ యమ్. ఆర్. ఓ. మోహన్ కుమార్ ను రెవిన్యూ. జాయింట్ యాక్షన్ కమిటీ (జె. ఏ. సి.)సభ్యులు దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మోహన్ కుమార్ ను ఘనంగాసన్మాము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డూప్యూటీ యమ్. ఆర్. ఓ. రాజా రెవిన్యూ ఇన్స్పెక్టర్ మణికంఠ, శ్రీమతి. పల్లవి ఇతర కార్యాలయం సిబ్బంది పాలుగోన్నారు.

రెవిన్యూ జె. ఏ. సి ఆధ్వర్యంలో రూరల్ యమ్. ఆర్. ఓ. మోహన్ కుమార్ కు సన్మాము. దివాకరరెడ్డి. జె. ఏ. సి. అధ్యక్షులు.

## ఇటీవల మృతి చెందిన అనంతపురం ట్రాఫిక్ కానిస్టేబుల్ కుటుంబానికి సహచర బ్యాచిమేట్ల ఆర్థిక చేయూత



అనంతపురం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

జిల్లాలో ఇటీవల మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి సహచర బ్యాచిమేట్ల ఆర్థిక చేయూతనందించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూా% గారి చేతుల మీదుగా ఈరోజు మృతుడి కుటుంబానికి రూ. 4,31,200/- నగదు అందజేశారు. వివరాలు... అనంతపురం ట్రాఫిక్ పోలీసు స్టేషన్లో పని చేస్తున్న సతీష్ కుమార్ అనారోగ్య కారణాలతో ఇటీవలే చనిపోయారు. 2011 బ్యాచ్ నకు చెందిన బ్యాచిమేట్లు ఆర్థిక సాయం అందించాలనే ఉద్దేశ్యంతో రూ. 4,31,200/- నగదు పోగుచేశారు. ఈ మొత్తాన్ని జిల్లా ఎస్పీ చేతులు మీదుగా మృతుడి భార్య మంజు గారికి ఎస్పీ అందజేశారు. 2011 బ్యాచ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ లు మరియు 2011 బ్యాచిమేట్లు పలువులు పాల్గొన్నారు

## రైతు సేవ కేంద్రం సిబ్బందితో సమీక్ష సమావేశం



కూడేరు, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి జి.శుభకర్, ఉద్యాన అధికారి యామిని ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ముఖ్యంగా పీఎం కిసాన్/అన్నదాత సుఖీభవ సమస్యలను మరియు రబి 2025- 26 క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ గురించి తెలియజేశారు.

రైతు సేవ కేంద్రం సిబ్బంది స్థాయిలో రైతన్న మీకోసం వర్క్ షాప్ గురించి క్రాప్ ఇన్సూరెన్స్ వారోత్సవాలు గురించి తెలియజేశారు. అనంతరం ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఏపీఎంఐపి పి ఐ ర్ వేగవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కే. దిలీప్, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

## పి ఏ బి ఆర్ కుడి కాలువ పూడిక తీత పనులను పర్యవేక్షించిన పిడి సలీం భాష



కూడేరు, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పిఏబిఆర్ రైట్ కెనాల్ లో పూడికతీత పనులను పిడి సలీం భాష సందర్శించి మస్టర్ లను వెరిఫికేషన్ చేయడం జరిగింది. తదనంతరం కూడేరు గ్రామపంచాయతీలో పి. రామాంజనేయులు పొలంలో నాటిన దానిమ్మ పంటను మరియు క్యాటిల్ షెడ్ ను మరియు చంద్రమౌళి పొలంలో నాటిన దానిమ్మ పంటను పర్యవేక్షించారు. తదనంతరం చోళ సముద్రం గ్రామపంచాయతీ నందు చేపట్టిన డగ్ అవుట్ పాండ్ పనులను సందర్శించి మస్టర్లను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీ పోలేరయ్య, ఈసీ రాజేష్ కుమార్, టి ఏ లు కోమల, మరియు అనిల్ కుమార్, మరియు సంబంధిత గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ



ఆత్మకూరు, డిసెంబర్ 2 (అనంతప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం రోజున ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు మరియు ఆలయ అర్చకులు స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయన్నే పాలాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణ , ఆకు పూజ, మహా నైవేద్యం, మహా మంగళ హారతి, పల్లకి సేవ మరియు కుజ దోష, కాలసర్పదోష, సర్ప దోష నివారణ కొరకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమం నిర్వహించడమైనది

## వైఎస్ఆర్సిపి కూడేరు గ్రామ యువజన అధ్యక్షులు గా బోయ శివ



కూడేరు, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రానికి చెందిన బోయ శివ వైయస్సార్సీపి కూడేరు గ్రామ యువజన అధ్యక్షుడిగా మంగళవారం రోజున ఎన్నికయ్యారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి, మరియు రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డి సూచన మేరకు కూడేరు గ్రామానికి చెందిన బోయ శివ వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైనట్లు మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, కూడేరు వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులు (కన్వీనర్)ఇప్పేరు కేశన్న పత్రిక విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కూడేరు గ్రామ వైఎస్ఆర్సిపి యువజన అధ్యక్షులు బోయ శివ మాట్లాడుతూ నన్ను కూడేరు గ్రామ వైసిపి యువజన అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు ఉరవకొండ నియోజకవర్గం వై.విశ్వేశ్వర రెడ్డికి మరియు రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నాకు ఈ పదవి రావడానికి చొరవ చూపిన మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, మరియు కూడేరు మండల వైయస్సార్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు (కన్వీనర్ ) ఇప్పేరు కేశన్నకు అభినందనలు తెలియజేశారు

## మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై ధర్మవరంలో వాజ్పేయి విగ్రహ భూమి పూజ



ధర్మవరం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి గారి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని స్మరించుకుంటూ, ఆయన విగ్రహ స్థాపనకు ధర్మవరంలో భూమి పూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడింది.
ఈ సందర్భంగా బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం ప్రజలు గౌరవంగా స్మరించుకునేలా, ఈ నెల 11వ తేదీన కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్పేయి గారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వారు తెలిపారు.
అటల్ బిహారీ వాజ్పేయి గారు దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్యం బలపరచడానికి చూపిన అసాధారణ సేవలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ విగ్రహ స్థాపన చేపడుతున్నామని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా, ప్రజలు ఆదర్శంగా చూసే నేతల స్మారక నిర్మాణాలకు ఎల్లప్పుడూ సాయపడుతున్నామని కూడా తెలిపారు.
ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు

## బస్సు పాస్ లు కట్టిన విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు నడపని ఆర్టీసీ యాజమాన్యం



బొమ్మనహాల్, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ మాట్లాడుతూ
బొమ్మనహాల్ మండల పరిధిలో ఎల్బీనగర్. కృష్ణాపురం. కొళ్ళగణహళ్లి. ఉద్దేహాల్. బండూరు. ఉప్పరల్. తిమ్మాలాపురం మండల వ్యాప్తంగా విద్యార్థులు రోజు జూనియర్ కాలేజ్ కు 300 మంది దాకా విద్యార్థిని విద్యార్థులు రాకపోకలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు బస్సు పాసులు కట్టినా కూడా ఉదయం మరియు సాయంత్రం పూట విద్యార్థులు ప్రయాణించే సమయంలో బస్సులు ఆపకుండా వెళ్తున్నారు. దానివల్ల విద్యార్థిని విద్యార్థులు సక్రమమా సమయంలో కాలేజీకి చేరుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. మరి పబ్లిక్ ఎగ్జామ్స్ కూడా త్వరలో ఉన్నాయి. ఇలాంటి తరుణంలో విద్యార్థులకు కాలేజ్ యాజమాన్యాలు రోజు స్లిప్ టెస్ట్ లు నిర్వహిస్తూ విద్యార్థుల ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు తోడ్పడుతున్నారు. కానీ ఆర్టీసీ బస్సులో సమయానికి రాకపోవడం వచ్చిన ఆ బస్సులు ఆపకుండా వెళ్లడం నిలిపిన 10 మంది 20 మంది కంటే ఎక్కువ ఎక్కించుకోకుండా వెళ్లిపోవడం. ఆర్టీసీ బస్సుల డ్రైవర్ చేస్తున్నారు. ఇదే సమస్యపై ఈరోజు బొమ్మనహల్లి మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఒక్కరూ ఒక నిర్వహించి అనంతరం డిఎం గారికి సమస్య తెలియజేయడం జరిగింది. త్వరతగతిన విద్యార్థులకు బడి బస్సులు సమయానికి నడపకపోతే జూనియర్ కాలేజీ విద్యార్థులతో కలిసి బొమ్మనహాల్ నుండి ఆర్టీసీ డిపో కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా కోశాధికారి నాగమణి బొమ్మణాలు ఫేటు మండల కార్యదర్శి బొమ్మనల్ సిఐటియుమండల కార్యదర్శి ఓబులేష్ అన్న గారు విద్యార్థిను విద్యార్థులు పాల్గొన్నారు

## రైతుల సాగునీటి అవసరాల పరిష్కారంలో ముఖ్య అడుగు



ధర్మవరం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు కీలక నిర్ణయం తీసుకున్నారు.
తెరుచుకొని కుడి కాలువ గేటు మరమ్మత్తులకు యుద్ధ ప్రాతిపదికన మంత్రి గారు 29 లక్షలు విడుదల చేయించిన ఫలితంగా నేడు నీరు విడుదల .
మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నిరంతర కృషి ఫలితంగా, పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి చెరువులకు మొత్తం 2.5 టీఎంసీల నీరు విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నిర్ణయం వల్ల వేలాది ఎకరాల పంటలకు సాగునీరు అంది, ధర్మవరం నియోజకవర్గ వ్యవసాయ రంగం మరింత బలోపేతం కానుంది.
ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, హెచ్చెల్సీ ఎస్ఈ, పీఏబీఆర్ ఎస్ఈ మరియు ఇతర విభాగాల అధికారి లతో సమీక్షించారు. నీటి వనరుల అందుబాటు, పంపిణీ విధానం, కాలువ నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు.
ఆయకట్టు చివరి ప్రాంతాలయిన ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి చెరువులను ముందుగానే నింపడం ప్రథమ ధ్యేయంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు సూచించారు.
రాబోయే రబీ సాగు దృష్ట్యా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలతో నీటి విడుదలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.
ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో సాగునీటి ప్రాజెక్టులు అత్యంత ప్రాధాన్యంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో ఇంకా మరిన్ని నీటి వనరులను ప్రాంతానికి తీసుకురావడానికి కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అలాగే పీఏబీఆర్ కుడి కాలువ గేటు శాశ్వత మరమ్మత్తులకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



ఉరవకొండ, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజవర్గంలో కౌలు రైతులందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆదుకోవాలనికౌలు రైతు పంటలు ఈ క్రాప్ నమోదు చేయాలి కోరుతున్నాము
ఉరవకొండ మండలం దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ పంట నష్ట పరిహారం పంటల బీమా సబ్సిడీ విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఇవ్వాలని కౌలు రైతుల పేరున పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారి పేరున నగుదు జమ చేయాలని
ఉరవకొండ మండలంలో ఉన్న కౌలు చెల్లిస్తున్నారు ఈ సంవత్సరం వారి పేరున ఈ క్రాప్ నమోదు చేయని వ్యవసాయ అధికారులపై కఠిన చర్యలు చేసుకొని న్యాయం చేయగలురు
ఈ సంవత్సరం జిల్లా వ్యవసాయ బ్యాంకు అధికారులు కౌలు రైతులకు పంట రుణాలు ఇప్పిస్తున్నారని చెబుతున్నారు కానీ ఏ ఒక్క బ్యాంకు రుణాలు ఇవ్వకుండా గాలికి వదిలేశారు అందుకోసం ప్రత్యేకంగా కౌలు రైతులకు పంట రుణాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం అధ్యక్ష ఏ రంగరెడ్డి కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ వెంకటేష్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్ నాయుడు జి సీనప్ప జ్ఞానమూర్తి కౌలు రైతు సంఘం నాయకులు రామాంజనేయులు నాగవేణి సుంకన్న తిప్పమ్మ భారతి ఆంజనేయులు కుళ్లాయప్ప నాగన్న అనసూయమ్మ ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు

## నగరంలో శానిటేషన్ మరింత మెరుగుపడాలి నూతన సూపర్వైజర్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం



అనంతపురం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో గతంలో కన్నా పారిశుద్ధ్యం మెరుగుపడిందని.. నగరంలో ఎక్కడా సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని నూతన శానిటరీ సూపర్వైజర్లకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మున్సిపల్, మెప్మా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, సీపీఓ అశోక్ కుమార్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఎంహెచ్ఓ నరసింహులు, నూతన శానిటరీ సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పారిశుద్ధ్యంపై అక్కడక్కడ వస్తున్న ఫిర్యాదుల మీద ఎమ్మెల్యే ఆరా తీశారు. గత ప్రభుత్వంలో లాగా నిర్లక్ష్యంగా ఉంటే కుదరదని కచ్చితంగా సిబ్బంది తోపాటు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉండాలని సూచించారు. నూతన సూపర్వైజర్లు దీనిని బాధ్యతగా తీసుకొని పనిచేయాలని ఆదేశించారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితి ఏంటన్నది తెలుసుకోవాలన్నారు. ప్రజల నుంచి ఎక్కడా ఫిర్యాదులు రాకూడదని ఎమ్మెల్యే అన్నారు. మరోవైపు మెప్మా అధికారులు తృప్తి క్యాంటీన్లు, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం లబ్ధిదారులను ఎంపిక చేయాలని.. అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## పిల్లలలో అదనపు ఆహారపు అలవాట్లను పెంచాలి : డాక్టర్ పావని



ఉరవకొండ, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని మాట్లాడుతూ పిల్లలు పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. ఆరు నెలల తర్వాత పిల్లల ఎదుగుదల అభివృద్ధి కోసం తల్లిపాల తో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని అన్నారు వయసు పెరిగేకొద్దీ అందుకు తగిన విధంగా ఆహారం ఇవ్వాలని, రెండేళ్ల పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. ఆసుపత్రులలో కాన్పులు సురక్షిత మని ఇంట్లో కాన్పులు ప్రమాదకరమని ఆసుపత్రిలో కాన్పుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మతాశిశు మరణాలు సంభవించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఆశాలు ప్రతిరోజు ఈ–ఆషా అప్ లాగిన్ కావాలని, గర్భనిర్ధారణ కిట్లు ఉపయోగించి త్వరితగతిన గర్భిణీ స్త్రీలు నమోదు చేయాలని సుచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరంగయ్య,డెప్యూటీ హెచ్ ఈ ఓ మొహమ్మద్ షఫీ, హెల్త్ సూపర్వైర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం లు , సిహెచ్ఓ, ఎమ్ ఎల్ హెచ్ పి లు, హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.






## ముదిగుబ్బ మండలం, కొండగట్టుపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం 260 మందికి ఆరోగ్య సేవలు

ముదిగుబ్బ, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరియు బెంగళూరు వైట్ ఫీల్డ్కు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరై ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ం
ఈ కొండగట్టుపల్లి మెడికల్ క్యాంప్లో మొత్తం 260 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ఆనందకరం. ఇందులో 120 మంది మహిళలు, 140 మంది పురుషులు ఉండటం గ్రామస్థుల ఆరోగ్య చైతన్యాన్ని స్పష్టం చేస్తోంది. ఈ భారీ స్పందన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల అవసరం ఎంత ఎక్కువగా ఉందో తెలియజేస్తుందన్నారు, ధర్మవరం శాసనసభ్యులు మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా రాజీ లేని పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటు వైద్య సేవలు అందించడమే మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రధాన ధ్యేయమని గుర్తు చేశారు. మంత్రి మార్గదర్శకత్వంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా, వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

గత నెలలో నియోజకవర్గంలో మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న అనేక మంది రోగులకు బెంగళూరులో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు మంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారని హరీష్ బాబు వివరించారు. వారు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకునే వరకు అవసరమైన వైద్య పర్యవేక్షణ కూడా అందించబడిందని తెలిపారు. ఈరోజు కొండగట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో ప్రజలకు వివిధ రకాల ఉచిత వైద్య పరీక్షలు మాత్రమే కాకుండా, మందుల పంపిణీ కూడా చేపట్టినట్లు తెలిపారు. పెద్ద స్థాయి చికిత్స అవసరమయ్యే రోగులకు వైదేహి హాస్పిటల్లో ఉచిత శస్త్రచికిత్సలు చేయించే సదుపాయం కల్పించామని స్పష్టం చేశారు.

ఆరోగ్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి నిపుణుల వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాలను నిరంతరంగా నిర్వహిస్తున్నామని హరీష్ బాబు అన్నారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్య పరిరక్షణ కుటుంబ సంక్షేమానికి పునాది కావడంతో, ఈ ఉచిత శిబిరాలు గ్రామీణ మహిళలకు కీలకంగా సహాయపడుతున్నాయని పేర్కొన్నారు. ఆర్థిక భారమేమీ లేకుండా నిపుణ వైద్య సేవలు అందుకోవడం ప్రజలకు నిజమైన ఉపశమనమనీ, ఇది నిజమైన ప్రజాసేవనీ అన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చూపుతున్న పర్యవేక్షణ, కట్టుదిట్టమైన కృషి ఫలితంగా ధర్మవరం నియోజకవర్గం వైద్యరంగంలో విశేష అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఇదే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం గ్రామీణ ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటుందని హరీష్ బాబు తెలిపారు.

ఈ శిబిరంలో క్యాన్సర్, గుండె వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. తదితర విభాగాలకు చెందిన ప్రముఖ నిపుణ వైద్యులు సేవలందించారు. అదనంగా ఇసిజి., ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బి.పి., ఆర్.బి.ఎస్. వంటి పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా నిర్వహించబడ్డాయి. చికిత్స అవసరమయ్యే రోగులకు డా.ఎన్.టి.ఆర్. వైద్యసేవ %ం% ఆయుష్మాన్ భారత్ %– % పి ఎం జె ఏ వై పథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం అందుబాటులో ఉంటుందని హరీష్ బాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డా. భరణి బృందం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది ఎం.పీ.హెచ్.ఈ.ఓ. వేణుగోపాల్ రెడ్డి, ఎం.ఎల్.హెచ్.పి జ్యోతి, ఏఎన్ఎంలు సుజాత, రాజేశ్వరి , సరస్వతి, ఆశ వర్కర్స్, సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ నౌషాద్, డిజిటల్ అసిస్టెంట్ లవ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, సర్పంచ్ పాపయ్య, గడ్డం ఓబిరెడ్డి, మహేష్, గణపర్తి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపాలి - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున

రాయదుర్గం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)
సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాయదుర్గం పట్టణంలో పారిశుధ్యం పరిస్థితి తీవ్ర దిబ్బల స్థితిలో ఉందని ఈ పరిస్థితిని మెరుగుపరచడం కోసం స్థానిక శాసనసభ్యులు చొరవ చూపుతూ రాయదుర్గం పట్టణాన్ని పారిశుధ్య రహిత పట్టణంగా మార్చేందుకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున కోరారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి సమైక్యాంధ్ర భవనంలో పత్రిక పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నినాదాలు కేవలం నినాదాలుగా మాత్రమే మిగిలిపోతున్నాయని అన్నారు, రాయదుర్గం పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తూ పట్టణాన్ని స్వచ్ఛ రాయదుర్గంగా మార్చడానికి అవసరమైన పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడం ఇందుకు నిదర్శనమని , కావున రోజు రోజుకు పట్టణంలో పెరుగుతున్నటువంటి పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైనటువంటి మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచేందుకు శాసనసభ్యులు చొరవ చూపాలని కోరారు. ప్రస్తుతం పట్టణ జనాభా కనుగొనంగా కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల కార్మికులపై అధికంగా పని భారం పడుతోందని, అదేవిధంగా పారిశుద్ధ్య పనులు చేయాల్సినటువంటి కొంతమంది కార్మికులను కార్యాలయ పనుల కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు. మరోవైపు రాయదుర్గం పురపాలక సంఘాన్ని గ్రేడ్ వన్ పురపాలక సంఘంగా మార్చడాన్ని సిపిఎం స్వాగతిస్తోందని అయితే గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో సరిపడా కార్మికుల సంఖ్యను పెంచకపోవడం దుర్మార్గమైనదని మండిపడ్డారు. రాయదుర్గ పట్టణంలో ఇప్పటికీ అనేక కాలనీలలో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికార యంత్రం పూర్తిగా విఫలం చెందుతోందని తెలిపారు. పట్టణంలో ఇప్పటికీ అనేక వార్డులలో, కాలనీలలో మురికి కాలువలు లేక ఇళ్ళ ముందరే మురికి నీరు నిల్వ ఉంటున్నాయని దీనివల్ల ఆయా



ప్రాంతాలలోని ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా గత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి ఇందిరమ్మ కాలనీలలో సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఆయా కాలనీలలో డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లు, సరిపడా వీధిలైట్లు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైనటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో అనేకమార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరచడం కోసం అవసరమైనటువంటి కార్మికుల సంఖ్యను పెంచాలని, ఇందిరమ్మ కాలనీలలో మురికి కాలువలు సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని అధికారులు పాలకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అయితే అధికారులు మాత్రం ఆయా కాలనీలలో కనీసం ఇప్పటివరకు ఒక్క డ్రైనేజీ కాలువను కూడా నిర్మించలేకపోయారని తెలిపారు. మున్సిపల్ అధికారులకు పన్నుల వసూళ్లపై ఉన్నటువంటి శ్రద్ధ ఆ పన్నులు చెల్లించేటటువంటి ప్రజల నివాసం ఉంటున్న కాలనీలలో మౌలిక సదుపాయాలను కల్పించాలనేటటువంటి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరమని తెలిపారు. పెరుగుతోందని తెలిపారు. కావున ఇప్పటికైనా రాయదుర్గం శాసనసభ్యులు స్పందించి రాయదుర్గం పట్టణాన్ని పారిశుద్ధ్యరహిత పట్టణంగా మార్చడానికి అవసరమైనటువంటి కార్మికుల సంఖ్యను పెంచి పారిశుద్ధ్య లోపం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు మధు తిమ్మరాజు ఓబులేష్ తిప్పేస్వామి ఆంజనేయులు నగేష్ నాయక్ రమేష్ పి ఆంజనేయులు నాగ రుద్ర తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 3 12 2025 WEDNESDAY qxp_Layout 1 03-12-2025 06:24 AM Page 4



# రాజ్యాంగాన్ని రక్షించడంలో న్యాయవాదుల పాత్ర కీలకం
## పి.గురుప్రసాద్ అధ్యక్షులు, అనంతపూర్ బార్ అసోసియేషన్

అనంతపురం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

అనంతపురం డిసెంబర్ 02: అనంతపురం బార్ అసోసియేషన్లో అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు%ట% గురుప్రసాద్, ఐలు గౌరవ అధ్యక్షులు సీతారాం మాట్లాడుతూ ఈ నెల డిసెంబర్ 14వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ డ్రామా హాల్ లో భారత రాజ్యాంగం పరిరక్షణపై సదస్సు కార్యక్రమం జరగబోతుందాని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విశ్రాంతి న్యాయమూర్తి మధ్యప్రదేశ్ హైకోర్టు జస్టిస్ కె.చంద్రు హాజరవుతున్నారని తెలియజేశారు

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ వాటిలో ఒకటిగా ప్రశంసలు పొందివుందని సమాజాలు, కులాల రూపంలో మనలాంటి వైవిధ్య భరితమైన సమాజాన్ని కలిపి ఉంచడానికి అవసరమైన ప్రతి లక్షణమూ ఇందులో వుందని

సంస్కృతులు, భాషలు మరియు ఆర్థిక పరిస్థితులు ప్రతి పౌరుడికి సమాన హక్కులకు హామీ ఇస్తుందని భారతదేశం రాష్ట్రాల యూనియన్ గా సార్వభౌమాధికారం, సోషలిస్ట్, లౌకిక, ప్రజాస్వామ్య దేశమని పీఠిక స్పష్టంగా పేర్కొన్నారు రిపబ్లిక్ రాజ్యాంగం యొక్క సమాఖ్య స్ఫూర్తి రాష్ట్రాలు తమ ప్రత్యేక గుర్తింపులను పరిరక్షించడానికి అభివృద్ధి చేయడానికి వీలు కల్పిస్తుందని

అదే సమయంలో వారి హక్కులకు రాజీపడకుండా కలిసి ముందుకు సాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈ.వెంకటరాముడు ఉపాధ్యక్షులు ధర్మ సింగ్ నాయక్ మాట్లాడుతూ

రాజ్యాంగానికి ఉద్భవిస్తున్న బెదిరింపులు దురదృష్టవశాత్తు ఇటీవలి పరిణామాలు ఈ ప్రాథమిక లక్షణాలను తీవ్రంగా బెదిరిస్తాయని

రాష్ట్రాల అధికారాలు క్రమపద్ధతిలో ఆక్రమించబడుతున్నాయి అంటూ వాటిని కేవలం స్థానిక సంస్థలుగా మార్చారు అని వాపోయారు

రాష్ట్రాల ఆర్థిక బలహీనతను సద్వినియోగం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వం



సైద్ధాంతిక ప్రేరేపిత విధానాలను రుద్దుతోందిని

ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా సమాఖ్య స్ఫూర్తి తీవ్రంగా క్షీణించింది నిలబెట్టుకుంటానని ప్రమాణం చేసేవారు. రాజ్యాంగం ఉల్లంఘించబడుతోంది, దాని రక్షణ ఎందుకు అవసరం, మనం చర్య తీసుకోవడంలో విఫలమైతే,మనం కష్టపడి సంపాదించిన స్వేచ్ఛను మత మరియు నిరంకుశ బలిపీఠం వద్ద త్యాగం చేయవచ్చు కాబట్టి రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన అవసరం న్యాయవాదుల పాత్ర చాలా కీలకం అని పేర్కొన్నారు ఈ నెల 14వ తేదీ జరిగే సమావేశానికి పి.గురుప్రసాద్ అధ్యక్షుడు, బార్ అసోసియేషన్, అనంతపురం. నార్రా శ్రీనివాస్ రావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, ఐలు జాతీయ కార్యదర్శి మరియు డాక్టర్ ఎం.. గేయానంద్ మాజీ సభ్యుడుశాసన మండలి, ఆంధ్రప్రదేశ్, జన విజ్ఞాన వేదిక తదితరులు అతిథులుగా హాజరుకానున్నారుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల భారత న్యాయవాదుల సంఘం ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరమాసప్ప సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి జి సి ప్రకాష్ సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం

అనంతపురం, డిసెంబర్ 2 (అనంత ప్రభ)

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆదేశాల మేరకు జిల్లా వ్యాది నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి ఆధ్వర్యం లో జిల్లా వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం ఈనెల డిసెంబర్ 21, 22, 23, తేదీ దినములలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా 5, సంవత్సరం లోపల పిల్లలకి పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమం చేపట్టడమైనది, నేషనల్ ఇమ్యునైజేషన్ డే 2025 లో భాగంగా మొదటిరోజు ఆరోగ్య సిబ్బంది కి కేటాయించిన పోలియో కేంద్రం నందు పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టాలని రెండో రోజు మరియు మూడో రోజులలో ఇంటింటికి వెళ్లి మొదటి రోజు పోలియో చుక్కలు పొందని పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని , జిల్లా వ్యాప్తంగా ఐదు సంవత్సరములు లోపు పిల్లలు అందరికీ పోలియో వ్యాక్సిన్ వేయాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా 2,83,430 మంది 0, నుంచి 5, సంవత్సరముల పిల్లలు వున్నారని వారు తెలిపారు. అందరికీ పోలియో వ్యాక్సిన్ వేసి 100 శాతం లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగినది, ఇందులో భాగంగా ఈరోజు




అనగా 02/12/2025 న జిల్లాలో పనిచేయుచున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది, ఇందులో వైద్యాధికారులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా సమర్ధవంతంగా అమలుపరిచి రాష్ట్రంలో మొదటి స్ధానంలో రావాలని జిల్లా వ్యాది నిరోధక టీకాల శశిభూషణ్ రెడ్డి గారు ఆదేశించారు,

ఈ కార్యక్రమంలో ఓబులు, డి ఎం ఓ, డాక్టర్ విష్ణుమూర్తి, ఎఫ్ డి పి, కిషోర్ కుమార్, డిపిఓ, డి ఎస్ వి రాజు, డిస్టిక్ వాక్సిన్ స్టోర్ మేనేజర్, జగన్నాథం ఎన్ హెచ్ ఎం, మరియు వైద్యాధికారులు అందరూ పాల్గొన్నారు

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com